జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 3 | జనవరి | 2026 ◆ పేజీలు : 3



# ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ



డి.ఎం.హెచ్.ఓ డి రామారావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖమ్మం పట్టణంలోని శ్రీజ ఫర్టీలిటీ సెంటర్, వైరా రోడ్, గుర్రం డెంటల్ కేర్ మరియు స్టార్ డయాజ్ఞాస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్యసేవలు, రికార్డుల నిర్వహణ, పారిశుధ్యం, సిబ్బంది హాజరు, వైద్యసేవల కోసం

మిగతా 2 లో...

# అదుపు తప్పి కాలువలో పడ్డ స్కూల్ బస్సు

## డ్రైవర్ నిర్లక్ష్యం.. 20 పైగా పిల్లలకు గాయాలు



**వేంసూరు, జనవరి 2, ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామం లో ఉన్న వివేకానంద స్కూల్ బస్సు పిల్లలను ఎక్కించుకుని వెళ్తుండగా గణేష్ పాడు ఎన్ ఎస్ పి కాలువ దగ్గర అదుపు తప్పి బోల్తా పిల్లలను సంఖ్య కు మించి ఎక్కించుకున్నట్లు సమాచారం. బస్ డ్రైవర్ మద్యం తాగి బస్సు నడపటం తో అదుపు తప్పి జరిగిన ప్రమాదం గా భావిస్తున్న స్థానికులు. పరారీ లో ఉన్న బస్సు డ్రైవర్. పోలీసులకు సమాచారం ఇచ్చిన గణేష్ పాడు ప్రజలు. గాయపడిన వారిని తిరువూరు హాస్పిటల్ కు తరలింపు.



2 లో...

వివేకానంద స్కూల్ బస్సు ప్రమాదం లో గాయపడిన చిన్నారులను పరామర్శించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి





- రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు
- అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు
- కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పోలీస్ కమీషనర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

## ప్రతి రైతుకు యూరియా అందేలా...

# పటిష్ట చర్యలు

2 లో..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సంఘటన స్థలాన్ని పరిశీలించిన కల్లూరు ఏసిపి



# స్కూల్ బస్సు బోల్తా ... విద్యార్థులకు గాయాలు

**కల్లూరు, జనవరి 2, ప్రజాజ్యోతి:** శుక్రవారం సాయంత్రం సమయంలో పెనుబల్లి మండలం, మొద్దులగూడెం గ్రామంలోని వివేకానంద స్కూల్ బస్ గణేష్ పాడు గ్రామ సమీపంలోని కాల్వ వద్ద అదుపు తప్పి ప్రమాదశాత్తు బోల్తా పడిన ఘటన జరిగింది. సంబంధించి సమాచారం తెలుసుకున్న కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, స్థానిక పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకుని సహాయక కార్యక్రమాలు నిర్వహించారు. గాయలైన విద్యార్థులను ఆసుపత్రి తరలించారు. ఘటనపై విచారణ జరుపుతున్నట్లు వి యం. బంజర ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# కార్యాలయాలలో ఉద్యోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు, సౌకర్యాలపై ప్రతిపాదనలు సమర్పించాలి
- పర్యాటకుల సౌకర్యార్థం హరిత హోటల్ నిర్మాణానికి అనువైన స్థలం సేకరించాలి
- జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2 లో...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకుంటున్న ధరల పట్టిక,అందుబాటులో వున్న నిపుణులైన డాక్టర్ల వివరాలను తెలిపే పట్టికలను పరిశీలించారు. హాస్పిటల్ సేఫ్టీ పరికరాలను, వైద్య పరికరాలను, పేషంట్లకు త్రాగునీరు, వెయిటింగ్ హాల్ లో చైర్లు, సరైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు.ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ధరల జాబితా ను స్పష్టంగా ప్రదర్శించి,అదే ప్రకారం రుసుములు వసూలు చేయాలని సూచించారు. ఇచట లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు ఇది పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం శిక్షార్హ నేరం అనే బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వాహణను నిబంధనల ప్రకారం సక్రమంగా చేపట్టాలని,స్కానింగ్ సేవలకు హాజరయ్యే రేడియోలాజిస్టుల పూర్తి వివరాలు డి.ఎం.హెచ్.ఓ. ఆఫీస్లో అందించాలని తెలిపారు. ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన నమోదిత వైద్యుల సేవలే అందించాలనీ, అనధికార వైద్యుల ద్వారా సేవలు అందించరాదని స్పష్టం చేశారు. చట్టనిబంధనలను ఉల్లంగించినట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఆసుపత్రులపై క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని,ప్రజలకు నాణ్యమైన,పారదర్శకమైన వైద్యసేవలు అందించాలని, ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, శ్రీజ ఫర్టీలిటీ సెంటర్ డా.కె.శ్వేత,గుర్రం డెంటల్ కేర్ హాస్పిటల్ డా.సునీల్ కుమార్, స్టార్ డయాగ్నొస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రి డా.ప్రవీణ్ రెడ్డిలకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ నియమ నిబంధనల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు వివరించారు.

## కార్యాలయాలలో ఉద్యోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌళిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్ లోని డిఆర్డీఏ భవనం,ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్ & బీ గెస్ట్ హౌజ్ తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌళిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశుధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టిసారించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు, అవసరమైన మౌళిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గిరిజన భవనం, ఆర్ & బీ గెస్ట్ హౌజ్ ల ప్రస్తుత పరిస్థితులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు.అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హోటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** వ్యవసాయ సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్,కొణిజెర్ల మండలం కొణిజెర్ల,గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని,ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు.రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీర్ణానికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.రైతులు తమ అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు.భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్ బస్సు ప్రమాదంలో గాయపడిన చిన్నారులను పరామర్శించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి

**వేంసూర్, జనవరి 2, ప్రజాజ్యోతి:** గణేష్ పాడు కాలవ వద్ద బోల్తా పడిన స్కూల్ బస్ ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని విద్యార్థులను తిరువూరు హాస్పటల్ లో పరామర్శించిన సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారు. చిన్నారుల ఆరోగ్య పరిస్తితులను వైదులను ఆడిగితెలుకున్నారు. స్వయంగా చిన్నారులతో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే రాగమయి దాయానంద్ గారు మాట్లాడి ధైర్యం చెప్పారు.









## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డిసిసి అధ్యక్షులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి ను, ప్రభుత్వ సలహాదారు శాసనసభ మాజి సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





# మా ఉద్యమంలో సమాజం కలిసి రావాలి

- టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు, టిడబ్ల్యూజేఎఫ్
- జర్నలిస్టుల నివాస హక్కు కోసం ఖమ్మంలో టిడబ్ల్యుజెఎఫ్ మోటార్ సైకిల్ ర్యాలీ
- జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి బర్త్ డే సందర్భంగా అన్నం సేవ ఫౌండేషన్ లో పండ్లు పంపిణీ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల సాధన లక్ష్యంగా సమాజం జర్నలిస్టులకు తోడుగా కలిసి రావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్– హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి పిలుపు నిచ్చారు.శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, అన్నం సేవా ఫౌండేషన్ లో అనాధ, అభాగ్యులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ సమాజం జర్నలిస్టులకు తోడుగా నిలబడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం సానుభూతిగా మాత్రమే కాదని, అది సమాజ స్వీయరక్షణ కోసం అని అన్నారు.ప్రజాస్వామ్యంలో సత్యాన్ని వెలికి తీయడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, పాలకులకు బాధ్యతను గుర్తుచేయడమే జర్నలిస్టుల ప్రధాన కర్తవ్యమని సంతోష్ చక్రవర్తి ఉద్ఘాటించారు. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులు ఉండటానికి గూడు లేక, అద్దె ఇళ్ళలో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ భవిష్యత్తుపై అనిశ్చితితో బతికితే సమాజానికి న్యాయం చేసే శక్తి క్రమంగా బలహీన మవుతుందన్నారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత అంశం కోసం సాగుతున్న ఉద్యమం కాదని, సమాజానికి నిజమైన స్వరం నిరంతరం కొనసాగేందుకు సాగే న్యాయపోరాటమని సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు. అందుకే ఈ పోరాటానికి సమాజం మొత్తం మద్దతుగా నిలబడి తమ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించే జర్నలిస్టుల చిరకాల కోరిక నివాసయోగ్యమైన ఇంటి స్థలం మాత్రమే నని, ఆ హక్కు సాధించే వరకు వెనుకడుగు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325కి పైగా జర్నలిస్టు కుటుంబాలకు గూడు దక్కే వరకూ ప్రభుత్వాన్ని నిత్యం ప్రశ్నిస్తూ,రాజీలేని న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఇండ్ల స్థలాల సాధనకోసం కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు సంతోష్ చక్రవర్తి తెలిపారు.జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ పేరుతో కేటాయించిన 23.02 ఎకరాల భూమిని ఎలాంటి స్వార్థం, పక్షపాతం లేకుండా జర్నలిస్టులకు అప్పగించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన 325 మందికి పైగా జర్నలిస్టులకు హామీ,జీవో మేరకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడం ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం చేశారు. ఇది వ్యక్తిగత స్వార్థం కోసం చేసే పోరాటం కాదని, జర్నలిస్టు కుటుంబాల భవిష్యత్తు కోసం సాగే సమిష్టి న్యాయ ఉద్యమమని ఆయన పునరుద్ఘాటించారు.రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, ప్రజల మద్దతుతో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.కొంతమంది దూరంగా ఉన్నా, అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టు నిస్సంకోచంగా ఈ న్యాయపోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఐక్యతే మా బలమని, న్యాయపోరాటమే తన లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాసరావు,అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్,సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్,కందరపోయిన నాగకృష్ణ,వంగ పుంగమ గౌడ్,కొండల్, ఎలుగోటి వెంకట్,కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా,మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, రమేష్,గంటేల కుమార్, మందాడపు మనోహర్,సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర పిలుపుకు స్పందనగా వచ్చిన విద్యా సామగ్రి పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** పర్యావరణ హితమైన వేడుకలను ప్రోత్సహించే దిశగా, నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం జిల్లా గౌరవ అనుదీప్ దూరిశెట్టి, ఐఏఎస్ మిఠాయిలు,బహుమతులకు బదులుగా పుస్తకాలు, పెన్లు, పెన్సిళ్లు వంటి విద్యా సామగ్రిని తీసుకురావాలని ప్రజలకు ఇచ్చిన పిలుపును అనుసరించి, జిల్లా అటవీ శాఖాధికారి శసిద్ధార్థ విక్రమ్ సింగ్,ఐఎఫ్ఎస్సి ( డిఎఫ్ ఓ , ఖమ్మం ) గారు కూడా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది,ప్రజలకు ఇదే సందేశంతో వినమ్రంగా పిలుపునిచ్చిన విషయం విదితమే.విద్యే సమాజ అభివృద్ధికి పునాది. మీ చిన్న సహకారం ఒక విద్యార్థి భవిష్యత్తుకు వెలుగుదారి అనే సందేశంతో ఇచ్చిన ఈ పిలుపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ పిలుపుకు అనుగుణంగా నిన్న సాయంత్రం వరకు సేకరించబడిన పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని, శుక్రవారం సామాజిక సేవా కార్యక్రమాల భాగంగా ఖమ్మం జిల్లా, మామిళ్లగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి సర్కిల్‌కు చెందిన డా. భీమా నాయక్, ఐఎఫ్ఎస్సి (చీఫ్ కన్సర్వటర్ అఫ్ ఫారెస్ట్స్ , డిస్ట్రిక్ట్ ఫావస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్సి, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ మంజుల పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. పద్మజ, మండల విద్యాధికారి శైలజా లక్ష్మి కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అటవీ శాఖ చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందడంతో పాటు,సమాజంలో పర్యావరణ అవగాహన, విద్య ప్రాధాన్యత మరింత బలోపేతం అవుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## మరణాంతరం కూడా మానవత్వమే మార్గదర్శి

- సి బి ఎఫ్ సేవల సజీవ సాక్ష్యం



**తిరుమలాయపాలెం జనవరి 2 ' ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు సోమపొంగు పుల్లమ్మ బ్రతికున్నంత కాలం పేదలు బాధితులు ఆర్థిక సాయం అందిస్తూ భరోసా గాని సిపిఎఫ్ సంస్థ మరణాంతరం కూడా అదే మానవియస్ఫూర్తిని కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది తిరుమలయపాలెం మండలంలో.గత నెలలో మృతి చెందిన సోమ పొంగు పుల్లమ్మ కుటుంబానికి దశదినము కర్మల నిర్వహణకు కావలసిన ఖర్చుల కోసం సిబి ఎఫ్ చైర్మన్ గద్దల చందు అగస్టిన్ స్వయంగా ఆర్థిక సాయం అందజేశారు. అకస్మాత్తుగా కుటుంబ పెద్ద కోల్పోయిన తీవ్ర ఆర్థిక సంక్షేమం ఉన్న కుటుంబానికి ఈ సాయం గొప్ప ఊరటగా మారింది. ఈ సందర్భంగా సి.బి.ఎఫ్ చైర్మన్ గద్దల చందు అగస్టిన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆపర్ణ హస్తాలతో ఆదుకోవడమే మా కర్తవ్యం.జీవించి ఉన్నప్పుడు మాత్రమే కాదు మరణం కూడా వారి కుటుంబాలకు అండగా నిలవడమే సిబిఎఫ్ లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలో సేవా భావాన్ని నాటుతూ అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి తోడుగా నిలవడమే లక్ష్యంగా సిపిఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నయని ఈ సహాయం సోమన పొంగు పుల్లమ్మ కుటుంబానికి మాత్రమే కాదు గ్రామంలోని అనేకమంది మానవత్వం పై నమ్మకాన్ని మరింత బలపరిచింది. మానవతే ధర్మం సేవే లక్ష్యం అన్న నినాదాన్ని చూపిస్తున్న సిపిఎఫ్ సంస్థ నేటి సమాజానికి ఒక స్ఫూర్తిదాయక మార్గదర్శిగా నిలుస్తుంది. గద్దల సురేష్, గోవింద మధు, దార మల్ల వెంకటేశ్వర్లు,గోవిందానాగరాజు,బుర్ర వీరన్న,రాము, గంటా వీరభద్రం, ఏపూరి వరదయ్య, కొమ్ము అక్కమ్మ, మట్టే కళమ్మ, పోలే పొంగు రాంబాయి,పాల్గొన్నారు.

## ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలతో ఎన్ఎస్ఎస్ శీతాకాల స్పెషల్ క్యాంప్

- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా విద్యార్థునుల సేవా సంకల్పం

**తిరుమలాయపాలెం జనవరి 2 ' ప్రజా జ్యోతి:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఖమ్మం ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శీతాకాల స్పెషల్ క్యాంపు ఘనంగా నిర్వహించబడింది. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం వారం రోజుల పాటు గ్రామాన్ని దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టింది.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా భానోత్ రెడ్డి, ప్రిన్సిపల్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాల పాల్గొనగా, ఉపసభ అధ్యక్షులుగా విజయకుమారి హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ తిరుమలయపాలెం హాజరయ్యారు.ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రధాన ఉద్దేశం సమాజసేవద్వారా విద్యార్థుల్లో బాధ్యత, క్రమశిక్షణ, సేవా భావాన్ని, పెంపొందించడం అని తెలిపారు. ఈ క్యాంపు ద్వారా గ్రామంలో పారిశుధ్యం, ఆరోగ్యం అవగాహన,విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్య, కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. ఈ శీతాకాల స్పెషల్ క్యాంపు విద్యార్థినులకు అనుభవాత్మక విద్యగా నిలవడమే కాక గ్రామ అభివృద్ధికి దోహదపడే కార్యక్రమంగా నిలుస్తుంది అని తెలిపినారు.ఖమ్మం మహిళ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏడు రోజుల నిర్వహించే శ్రమదాన శిబిరం గ్రామంలోని చిన్న సమస్యలను గుర్తించి శ్రమదానంతో పరిష్కరించేందుకు ముందుకు వచ్చారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కళాశాల విద్యార్థులు చేస్తున్న సేవలకు తిరుమలా యపాలెం ధరావత్ సుజాత నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో చెత్త తొలగింపు, పరిసరాల శుభ్రత వంటి,,కార్యక్రమాల విద్యార్థులు పాల్గొన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ శిబిరం మా పాఠశాల నుండి ప్రారంభం కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రమదానం మధ్యాహ్నం నాలుగు గంటల వరకు అవగాహన కార్యక్రమాలు సాయంత్రం 6:00 నుంచి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు లక్ష్యం ఇదే... సేవతో చైతన్యం అవగాహనతో మార్పు.,.... ఎన్ఎస్ఎస్ ( నేషనల్ సర్వీస్ స్కీమ్ ) క్యాంప్ యొక్క అసలు ఉద్దేశం గ్రామీణ ప్రజల్లో సామాజిక చైతన్యం స్వచ్ఛత ఆరోగ్య అవగాహన విద్యాప్రధాన్నతం పై మేలుకొలుపు తీసుకురావడమే.ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు గ్రామంలో వెళ్లి ప్రజలతో కలిసి పని చేస్తూ పారిశుధ్యం ప్రాధాన్యం పరిశుభ్రమైన జీవన విధానం తల్లిదండ్రులు పిల్లల విద్య వైపు చూపాల్సిన శ్రద్ధ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు సమాచారం అందించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ముఖ్యంగా ప్రజల్లో స్వచ్ఛతతోనే ఆరోగ్యం సాధ్యమన్న భావన, చదువే అభివృద్ధికి మూలాధారం అన్న ఆలోచన,పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత, గ్రామ అభివృద్ధిలో ప్రజలే భాగస్వాముల అన్న చైతన్యం వంటివి బలపడతాయి. ఇది ఒక సేవా కార్యక్రమం మాత్రమే కాకుండా గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే మార్పుకు బీజం వేసే ఉద్యమంగా ఎన్ఎస్ఎస్ క్యాంపు పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన్ ఉపాధ్యాయ బృందం పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ఎస్ఎస్,వాలంటీర్లు, డిగ్రీ విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ సేవా స్ఫూర్తి పెంపొందించాలని శిబిరం కొనసాగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారావత్ సుజాత నరసింహారావు ఉప సర్పంచ్ శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి పి సావిత్రి కవిత సూర్యకుమారి జానకిరామ్ సత్యనారాయణ జానకి విజయ ఖమ్మం ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

